జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 22 | జనవరి | 2025 ◆ పేజీలు : 8

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



### ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు
### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల క్రైమ్ జనవరి 21 ప్రజా జ్యోతి:*

"విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే

మిగతా 2 లో...

## అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

*పెద్దపల్లి / సుల్తానాబాద్ జనవరి 21 (ప్రజా జ్యోతి)*

ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన

మిగతా 2 లో...



## పారదర్శకంగా అర్హులకు...
# ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు
- దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు, అపోహలు, తప్పడు వార్తలు నమ్మవద్దు
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే
- *గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్

*జగిత్యాల బ్యూరో, జనవరి 21, ప్రజాజ్యోతి:*

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ / వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని,

మిగతా 2 లో...



- అడ్డుకోవాల్సిందిపోయి అనుమతి
- అభ్యంతరం లేదని ధ్రువీకరించిన కార్యదర్శి

## నిబంధనలకు...
# తిలోదకాలు...!



(ఫైల్ ఫోటో)

*మల్లాపూర్, జనవరి 21, ప్రజాజ్యోతి:*

మల్లాపూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న పారిశ్రామిక కట్టడానికి నో అబ్జెక్షన్ లెటర్ అందించి అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా నిబంధనలకు తిలోదకాలు అన్నట్లు మారింది కార్యదర్శి వ్యవహార శైలి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని ఆపాల్సింది పోయి ఆ అక్రమ కట్టడానికి విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ అధికారులకి ఆ కట్టడానికి కరెంట్ మీటర్ అధించాలని నో అబ్జెక్షన్ లెటర్ లో ముఖ్యగమనిక గా లిఖితపూర్వకంగా డిసెంబర్ 26న ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఒక పారిశ్రామిక కట్టడాన్ని

మిగతా 2 లో...

## నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ

- ఉద్యోగ రూపకల్పనలో ముందువరుసలో ఉంటా
- ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరికి కృషి
- రాయికల్ పట్టభద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



2 లో...

# పారదర్శకంగా అర్హులకు...
# ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి





(మొదటి పేజీ తరువాయి...)

అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రనీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తు నువ్ విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు ,బి ఎస్ లత ,గౌతమ్ రెడ్డి ఆర్డీవో మధు సుదన్ ,డి.ఆర్.డి.ఓ.రఘు వరుణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు



(మొదటి పేజీ తరువాయి...)

లబ్ధిదారులకు సాచురేషన్ పద్ధతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్నరకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడతలలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు తిలోదకాలు...


(మొదటి పేజీ తరువాయి...)

వ్యవసాయ భూమిలో కట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ సదరు నిర్వాహకులు పారిశ్రామిక కట్టడాన్ని దాదాపు సగానికి పైగా పూర్తి చేశారు. కానీ ఆ కట్టడాన్ని చూడకుండానే, స్థలాన్ని పరిశీలించకుండానే అక్కడ ఉన్నది వ్యవసాయ భూమా, పారిశ్రామిక భూమా, లేక అటవీ సంబంధిత భూమా అనేది చూడకుండానే పర్మిషన్ "ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా" నో అబ్జెక్షన్ లెటర్ అందించడంతో అదే పర్మిషన్ గా భావించి కట్టడాన్ని పూర్తి చేస్తున్నారు. కాగా ఆ నిర్మాణం సగానికి పైగా పూర్తి కాగా ఆ నిర్మాణానికి నీరు ఎలా వచ్చిందో చర్చనీయాంశంగా మారింది.

**- పరిశీలించకుండానే పర్మిషన్ ఇచ్చారా?..**

పారిశ్రామిక కట్టడాన్ని పరిశీలించకుండానే నో అబ్జెక్షన్ లెటర్ అందించడంలో కార్యదర్శి వ్యవహార శైలి పై విమర్శలకి దారి తీస్తుంది. ఇదిలా ఉంటే డిటిసిపి పర్మిషన్ లేకుండా పెద్ద మొత్తంలో నిర్మాణం చెప్పటడన్నీ చూస్తే సదరు కార్యదర్శికి, సంబంధిత అధికారులకు పెద్ద మొత్తంలో చేతులు మరినట్టు అనుమానాలకు తావిచ్చినట్లు అయింది. అయితే వ్యవసాయ భూమిలో ఓ పారిశ్రామిక కట్టడాన్ని కట్టేందుకు పారిశ్రామిక భూమిగా మార్చుకున్న తర్వాతే అక్కడ పారిశ్రామిక కట్టడాన్ని కట్టాల్సి ఉండగా సదరు వ్యవసాయ భూమి అధికారి 20 గుంటల భూమిని మాత్రమే నాలా కన్వెన్షన్ చేసుకుని పారిశ్రామిక కట్టడాన్ని కడుతున్నారని సమాచారం. ఒక ఎకరం 37 గుంటల భూమి ఉండగా 20 గుంటలు మాత్రమే నాలా కన్వెన్షన్ చేసుకోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఆ భూమికి ఆనుకొని కొంతమేర అటవీ భూమి సైతం కలిసిందని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందడంతో అటవీ భూమిలో కడుతున్న కట్టడాన్ని ఆపినట్లుగా తెలుస్తోంది. ఇటు అటవీ భూమి అటు వ్యవసాయ భూమి కలగలుపుకుని ఓ పారిశ్రామిక కట్టడాన్ని కడుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పై సార్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



(మొదటి పేజీ తరువాయి...)

కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని ఎస్పీ తెలిపారు. ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధంలేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్య పెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.

**మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు...**

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్,లింక్స్, ఈమెయిల్,వెబ్సైటు,ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండని అన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణ గురించి జిల్లాలో డీఎస్పీ రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తుందని అన్నారు.

## నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ



*కరీంనగర్ బ్యూరో, జనవరి 21, (ప్రజాజ్యోతి)*

నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు. నిరుద్యోగులకు అండగా ఉంటూ,ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని వెల్లడించారు.ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు – వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరుకి కృషిచేస్తానని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి వెచ్చిస్తానని వెల్లడించారు. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు.రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ జనవరి 21(ప్రజాజ్యోతి)**

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ప్రజాపాలన గ్రా మసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయ రమణరావు స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులు అందించినపాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,రూ.500లకేవంటగ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం కొత్త గా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు.పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నవడ్ల కు రూ.500ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. ఇలాంటి ఏ సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయని బీఆర్ఎస్ రైతుదీక్షల పేరిట మొసలికన్నీరు కారుస్తోందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ధ్వజమెత్తారు. 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసిన ఆ పార్టీ అగ్రనాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆందోళనలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, దాన్నాయక దామోదర్ రావు , చిలుక సతీష్, జాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి రమేష్, పన్నాల రాములు, సంపత్ రావు, సందీప్, రాజు, రాజీ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శనరావు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి భవిష్యత్

### సింగరేణి అర్జీవన్ జీఎం లలిత్ కుమార్

**గోదావరిఖని, జనవరి 21(ప్రజాజ్యోతి)**

సింగరేణి భవిష్యత్తు యువ ఉద్యోగుల చేతుల్లో ఉందని సింగరేణి ఆర్జీవన్ జయం లలిత్ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్జీవన్ ఏరియాలో 16 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఆర్జీ1 జియం కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి జియం లలిత్ కుమార్ హాజరై మెడికల్ ఇన్ వాలిడేషన్,చనిపోయిన ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వీరిలో 11 మంది పురుషులు,6గురు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు.సిఅండ్ఎం.డి ఎన్. బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్నట్లు చెప్పారు.మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే అన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ వెంటనే ఇస్తున్నట్లు పేర్కొన్నారు.వీరికి ఆర్ జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇచ్చామని,జాయిన్ అవుతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకావాలని,కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని,ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి,తండ్రులను గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను,ఏరియా ఇంజనీర్ డివి రావు,ఎజియం ఐఇడి అంజనేయులు, ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్,హనుమంతరావు,జి.యం ఆఫీస్ ప్రతినిధి రాజు,సంతోష్ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్ జనవరి 21(ప్రజాజ్యోతి)**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలు వర్తిస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలో ప్రారంభమైన వార్డు సభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నారని గతంలో మహిళకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించారని ప్రస్తుతం ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డుతో పాటు రైతు భరోసా సంక్షేమ పథకాలకు వార్డు సభలు నిర్వహిస్తూ సభలలో దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తాము అర్హత ఉన్న ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వార్డు సభకు వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తిరిగి తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో సైతం తమ దరఖాస్తులను అందించవచ్చునని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు సంక్షేమ పథకాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని పేర్కొన్నారు. అనంతరం పలువు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,ఆయ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, సిబ్బందితో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.



## లక్షల డప్పులు వేల గొంతులు సన్నాహక సభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ నిమ్మపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల మనోజ్..

**కోనరావుపేట జనవరి 21 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఈనెల 24న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు సన్నాహక సభ ను అన్ని కులాలకతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని మల్యాల మనోజ్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా మనోజ్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7నా హైదరాబాద్ లో జరిగే లక్షల దప్పులు వేల గొంతులు భారీ బహిరంగ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణనే ధ్యేయంగా ఈ సభను నిర్వహించడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా మాదిగ జాతి సోదరులు లక్షల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మల్యాల వంశీ మాదిగ, గొర్రె సుధాకర్ మాదిగ, దప్పుల భాస్కర్ మాదిగ, మల్యాల మధుకర్ మాదిగ, తనుగుల స్వామి మాదిగ, శాంతి మాదిగ, కార్తీక్ మాదిగ, తిక్కల శేఖర్ మాదిగ, అక్కనపల్లి శేఖర్ మాదిగ, కుమ్మరి వేణు మాదిగ, కడకుంట్ల దీపక్ మాదిగ,దప్పుల దినకర్ మాదిగ, దప్పుల సంతోష్ మాదిగ, పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో క్రాఫ్ట్ మేలా



**చొప్పదండి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రాఫ్ట్ మేలా నిర్వహించారు. లో కాస్ట్ నో కాస్ట్ వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులను విద్యార్థులతో తయారు చేయించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ మేళ నిర్వహించారు. మేళాను సందర్శించేందుకు గ్రామస్తులు, మహిళా గ్రూపు సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. మనుషులు నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులన్నింటినీ విద్యార్థులు తమ ఆలోచనలతో లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, మాధవరపు శారద, సముద్రాల అంజయ్య,సంఘంపట్ల సురేందర్,బండపల్లి మల్లికార్జున్,ఋష్యేంద్రమని ఇందిర, ప్రదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఇన్స్పెక్టర్ మొబలైజర్ ముద్దసాని రేఖ, మహిళా గ్రూప్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీవన్ లో ప్రాక్టికల్ ఎగ్జామ్స్



**గోదావరిఖని, జనవరి 21(ప్రజాజ్యోతి)**

సింగరేణి ఆర్జీవన్ లో వివిధ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరిగాయి.మంగళవారం ఆర్జీవన్ జిఎం కార్యలయంలో అసిస్టెంట్ చైన్ మెన్,హెడ్ చైన్ మెన్, మున్షి, ఆఫీస్ అటెండెంట్ ప్రమోషన్స్ కు సంబంచిన ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు.పరీక్షల కమిటీ మెంబర్స్ యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,పర్సనల్ డిజియం కిరణ్ బాబు,ఏరియా సర్వే అధికారి లక్ష్మి రాజు సమక్షంలో ఈ పరీక్షలను నిర్వహించారు.అసిస్టెంట్ చైన్ మెన్2 పోస్టులు,హెడ్ చైన్ మెన్1 పోస్టు,మున్షి 1పోస్టు,ఆఫీస్ అటెండెంట్ 1పోస్టుకు ప్రాక్టికల్,రాత పరీక్షలు నిర్వహించారు.ప్రమోషన్స్ కు సంబంచిన ఈ ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ఈనెల 24న మంచిర్యాల లో పిఓడబ్ల్యూ రాష్ట్ర ఐక్యత సభ

### పి ఓ డబ్ల్యు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు బుచ్చమ్మ

**గోదావరిఖని, జనవరి 21(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఈనెల 24న ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర ఐక్యత సభ ను నిర్వహిస్తున్నట్లు పి ఓ డబ్ల్యు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు డీ.బుచ్చమ్మ తెలిపారు. మంగళవారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ప్రగతిశీల పి ఓ డబ్ల్యు కార్యకర్తలు ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బుచ్చమ్మ మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు)అర్ధశతాబ్ది ఉత్సవాల సందర్భంగా బావసారూప్యత కలిగిన మహిళ సంస్థలన్నీ ఒకతాటి పైకి రావాలన్న అభిప్రాయం బలంగా వ్యక్తం అయిందన్నారు.ఆ స్ఫూర్తితోనే ఈ నెల 24న మంచిర్యాల కేంద్రంలో రెండు రాష్ట్ర కమిటిలు గా ఉన్న ప్రగతిశీల మహిళా సంఘాలు పి వో డబ్ల్యూ ఒకటి గా ఐక్యత కాబొతున్నాయన్నారు.ఈ సందర్భంగా మహిళ ప్రదర్శన ఐక్యత సభ ఉంటుందన్నారు.మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా కోశాధికారి ఈ మంగ,నాయకురాలు బండ పద్మ, కుందారపు శారద,పీ సమ్మక్క,రాధక్క పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుక పై జీఎం సమీక్ష



**రామగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం – 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో మంగళవారం జీ.ఎం కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించెందుకు చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించెందుకు సూత్రాప్రాయంగా నిర్ణయించినట్లు తెలిపారు. వేడుకలకు తిలకించిందుకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం జి.రఘుపతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి.సత్యనారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## అర్హులకు పారదర్శకంగా ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుస్తాం

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**– మంథని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**రామగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు నూతన పథకాలలో అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డులను కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించీ, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్, బంతిని మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 21, (ప్రజాజ్యోతి )**



అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాద వ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపల్లి మండలం బద్దిపల్లి ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న సుడా చైర్మన్**

**డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసి, పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు...**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉంద్ది...**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం**

**గ్రామ సభకు అధిక సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 21, (ప్రజాజ్యోతి )**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఇప్పుడు జరిగే గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు మరియు ఈ గ్రామ సభలలో హాజరుకు వీలుకాకపోయినా సంభందిత అధికారులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు భంధు ఇచ్చారని రైతుభరోసా ఉద్దేశ్యమే సాగుకు పెట్టుబడి అని వ్యవసాయమే చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని నరేందర్ రెడ్డి అన్నారు. గత పదిసంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతం నుండి పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉండి విఫలమయ్యారని అర్హత ఉన్న అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేసిఆర్ మాటల గారడీతో అల్లుడు వస్తె ఎక్కడ పడుకుంటాడు మేకలు ఎక్కడ కట్టేస్తారు అని గతంలో కాంగ్రెసోళ్ల డబ్బా ఇల్లు కట్టించారు మేము డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని ఒట్లేయించుకొని రెండు సార్లు మోసం చేశారనీ కానీ ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నర్సింహ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష, డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐ రజినీ కుమార్, ఏఈవో రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి కన్యాకుమారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్షరాములు, శేఖర్, రవి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కార్డులు

**రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్**

**గోదావరిఖని, జనవరి 21, (ప్రజాజ్యోతి )**




రామగుండం కార్పొరేషన్ లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కార్డులు అందజేస్తామని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. ఇందుకోసం నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 1,2,6,7,11,12,16,17, 21,22,26,27,31,32,36,37,41, 42,46,47 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించారు. 31వ డివిజన్, 27వ డివిజన్ లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సుమారు 35వేల ధరఖాస్తులు రాగా క్షేత్ర పరిశీలన చేసి 28,539 మంది పక్కా ఇల్లు లేని వారీగా గుర్తించామన్నారు. ఇందులో 1790 మంది స్వంత స్థలం కలిగి ఉండగా 26,749 మంది కి స్వంత స్థలం లేదని గుర్తించినట్లు వెల్లడించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్. రాజ్ ఠాకూర్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అర్హులందరికీ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చనున్నట్లు చెప్పారు.

31వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభకు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 3179 ధరఖాస్తులు రాగా 2701 కుటుంబాలు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీకి అర్హులయ్యారన్నారు. మరో 9704 మంది రేషన్ కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం వంటి సవరణల కోసం ధరఖాస్తు చేసుకోగా వాటిని కూడా పరిశీలిఇస్తున్నట్లు చెప్పారు. ఈ జాబితాలో పేర్లు లేని వారు తెల్ల కాగితంపై తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఆదార్ సంఖ్యలు, చిరునామా, ఫోన్ నెంబర్, కులం తదితర వివరాలు రాసి ధరఖాస్తు పూర్తిచేసి నమోదు చేసుకోవాలన్నారు. ప్రాధాన్యతా ప్రకారం అర్హత పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. జాబితాలో పేరు రాక వార్డు సభల్లో ధరఖాస్తు ఇవ్వలేకపోయిన వారు తరువాత ప్రజా పాలన కేంద్రాల్లో కూడా ఇవ్వవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కల్వల శిరీష సంజీవ్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, రామగుండం మండల తహసిల్దార్ కుమార స్వామి, వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి, కార్పొరేషన్ ఇ ఇ రామన్, జమీల్ పాషా, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా బుధవారం 3,4,8,9,13,14,18,19,23,24,28,29,33,34,38,39,43,49 డివిజన్ లలో వార్డు సభలు జరగనున్నాయి.

# రుణమాఫీ భాద్యత బ్యాంక్ దే

**– ఆ బ్యాంక్ మేనేజర్ తప్పిదం వల్లే జామ కానీ నిధులు**

**– క్రాప్ లోన్ తో రన్నింగ్ లో ఉన్న ఖాతాలను ఎందుకు రద్దు చేశారు**

**– బ్యాంక్ అదుకారుల పై పోలీసులకు ఫిర్యాదు చేసిన భాదిత రైతులు**





**రామగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

క్రాప్ లోన్ తో రన్నింగ్ లో ఉన్న ఖాతాలను రద్దు చేయడం వల్లే ప్రభుత్వం చేసిన రుణమాఫీ నిధులు ఖాతాలో జామకాకుండాపోయాయానిరైతులు మంగళవారం సెంటినరికాలనీ కేడీసీసీ బ్యాంక్ నీ ముట్టడించి ధర్నా చేశారు. వీరికి బీజేపీ నాయకులు మొల్మూరిశ్రీనివాస్,మండలాధ్యక్షుడు కొండూ లక్ష్మణ్ రావు, తోట్ల రాజు, బీఎస్పీ నాయకులు రవి రైతు సంఘం నాయకులు మద్దతుగా నిలిచారు. సెంటినరికాలనీ కేడీసీసీ బ్యాంక్ లో 122 మంది రైతులు క్రాప్ లోన్ తీసుకోగా, రుణమాఫీకి 73 మంది రైతులు అర్హులైనట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయి. అందులో మొదటీ విడుతలో 11 మంది, రెండవ విడుతలో 30 మంది, మూడవ విడుతలో 13 మంది, నాల్గవా విడుతలో 19 మంది రైతులు విడతల ద్వారా రుణ మాఫీ పొందాల్సి ఉండగా, అప్పుడు సెంటినరీకాలనీ శాఖ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తున్న రామకృష్ణ తప్పిదం వల్ల మొదటి విడత నుండి మూడో విడత వరకు ఉన్న 54 మంది రైతులకు ప్రభుత్వం అందించిన 50 లక్షల 12వేలరూపాయలు రుణమాఫీ నిధులు ఖాతాలో జామకాక తిరిగి వెళ్ళిపోయాయి. నాలుగో విడతలో ఉన్న 19 మంది రైతులకు సంబంధించి ప్రస్తుతం మేనేజర్ గా పని చేస్తున్న గాంధీ నాయక్ ప్రత్యేక చొరవ చూపి, ప్రభుత్వం నాలుగో విడత నిధులు విడుదల చేసే సమయానికి రద్దయినటువంటి అప్పటి బ్యాంకు ఖాతాలను రీఓపెన్ చేపించి మనుగడలోకి తీసుకరావడం వల్ల ఆయా ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమై రైతులు రుణ విముక్తులు అయ్యారు. కాగ మొదటి విడత నుండి మూడో విడత వరకు అకౌంట్లు రద్దు చేసిన మేనేజర్ రామకృష్ణ తప్పిదం వల్లనే మాకు అందాల్సిన రుణమాఫీ నిధులు వెనక్కి వెళ్లే పోవడం జరిగిందనీ తెలుసుకున్న భాదిత 54 మంది రైతులు, ఏడు నెలలుగా అందాల్సిన రుణమాఫీ నిధుల కొరకు జిల్లా స్థాయి ఉన్నతాధికారులను కలిసి గోడును విన్నవించిన సమస్య పరిష్కారం కాక పోవడంతో, బ్యాంకు ను ముట్టడించినట్లు తెలిపారు. తప్పిదం బ్యాంకు అధికారులదే కనుక, రుణమాఫీ నిధులను ఖాతాలో జమ చేయాల్సిన బాధ్యత వారిదేనని భీష్మించుకుర్చున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకున్న, బ్యాంకు అధికారుల అనుభవలేమి తప్పిదాల వల్ల అనేక మంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూన్నరన్నారు. బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలను నిధులను నానా ఇబ్బందులు పెట్టి నయా పైసతో సహా కట్టించుకునే బ్యాంకులు, ఆ బ్యాంకు అధికారి చేసిన తప్పు వల్ల వెనక్కి వెళ్లిన నిధులకు బాధ్యత వాహించలన్నారు. జిల్లాలో 164 మంది రైతులకు ఈ విధంగానే జరిగిందని మామూలుగా తీసుకుంటున్న అధికారులకు, సెంటినరికాలనీ కేడీసీసీ బ్యాంకు పై పూర్తి విచారణ చేసి నిజ నిజాలు బహిర్గతం చేసి దోషులను శిక్షించాలన్నారు. బ్యాంకు మేనేజర్ స్వయంగా క్రాప్ లోన్ ఖాతాలను రద్దు చేస్తే, ఉన్నతాధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తూ రైతులు నట్టేట ముంచుతున్నారన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న రామగిరి ఎస్సై పురుషోత్తం దివ్య, ఏఎస్ఐ స్వామి రైతులతో మాట్లాడి బ్యాంకు అధికారులపై రైతులు చేసిన ఫిర్యాదును స్వీకరించారు. విచారణ జరిపి ఆగిపోయిన రుణమాఫీ నిధులను తమ తమ ఖాతాల్లో జామ చేసేలా చొరవ చూపాలని కోరినట్లు భాదిత రైతు గొర్రె కొమురయ్య యాదవ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## నిర్దేశిత లక్ష్యాలను సాధనకు సమిష్టిగా కృషి చేయండి

**– ఓసిపి – 2 ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్ ఇ&ఎం, ఆపరేషన్స్ డి. సత్యనారాయణ రావు**



**రామగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

నిర్దేశిత లక్ష్యాలను సాధనకు అధికారులు , కార్మికులు సమిష్టిగా కృషి చేయాలనీ సింగరేణి సంస్థ డైరెక్టర్ ఇ&ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు అన్నారు. రామగుండం – 3 ఏరియా లోని ఓసిపి – 2 ఉపరితల గనిని డైరెక్టర్ (ఇఅండ్ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణరావు మంగళవారం సందర్శించారు. ముందుగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యూపాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం – 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**కోనరావు పేట జనవరి 21 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో నిజామాబాద్ గ్రామ బూతు కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. 242 బూతు అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ , 243 బూతు అధ్యక్షులుగా నాగుల మల్లేశం, 244 బూతు అధ్యక్షులుగా తాళ్లపల్లి విజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా గౌడ సెల్ అధ్యక్షులు ముష్టం శ్రీనివాస్ గౌడ్ , బైరగోని సురేష్, శక్తి కేంద్రం ఇన్చార్జ్ దుర్గం తిరుపతి గౌడ్, నందగిరి నారాయణ, మైలారం వెంకటేష్, దుర్గం సాయాబు, బడే నర్సయ్య, ముత్యాల సత్తిరెడ్డి, విజయ్ , అభిషేక్ , ముష్ణం నందయ్య, పాలకుర్తి శీను, నోముల భాస్కర్, కాసారపు హనుమండ్లు , ముష్ణం జనార్ధన్ , యగ్గె మహేందర్, తాళ్లపల్లి సుమన్, మాదాసు శంకర్, గుండ మహేష్, మారుపాక సంజీవ్, వెలిశాల శేఖర్ , మాదాసు మల్లేశం, తాళ్లపల్లి రాములు, పల్లపు వినోద్, దుగ్గు శేఖర్, జింక పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో పెద్దపల్లి ఎంపీ పర్యటన





**గోదావరిఖని , జనవరి 21, (ప్రజాజ్యోతి)**

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం రామగుండం నియోజకవర్గంలో పర్యటించారు. గోదావరిఖని సింగరేణి స్టేడియంలో మార్నింగ్ వాక్ చేసిన ఎంపీకి వాకర్స్ ఘన స్వాగతం పలికారు. శాలువతో సన్మానించారు. స్టేడియంలో వాకింగ్ ట్రాక్ తో పాటు సీనియర్ సిటిజన్స్ కూర్చునేందుకు బెంచిలను ఏర్పాటు చేయిస్తామని, అంబెడ్కర్ భవనంతో పాటు సెంట్రల్ లైబ్రరీ ఏర్పటుకు కృషి చేస్తామని, స్థానిక సమస్యలతో పాటు రామగుండం అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంచిలను పంపిణీ చేశారు.

### ఎన్టిపిసి అధికారులతో సమీక్ష...

ఎన్టీపీసీ జ్యోతి భవన్ లో కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై అధికారులతో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాంటాక్ట్ కార్మికులకు అందించే గేటు పాసులు నెల రోజులకు కాకుండా ఆరు నెలలకు పెంచినట్లు ఎంపీకి అధికారులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు లేని కాంట్రాక్ట్ కార్మికులను యధావిధిగా వయసుతో సంబంధం లేకుండా కొనసాగించాలని ఆదేశించారు.

### రామగుండం రైల్వే స్టేషన్ సుందరీకరణ పనుల పరిశీలన ...

అమృత్ స్కీం లో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ అధునాతన హంగులతో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నిర్మాణ పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని రైల్వే అధికారులకు సూచించారు.


## వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలి

**చొప్పదండి, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి నవోదయ విద్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగలుగుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుందన్నారు. ఆర్టిఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన విద్యార్థిని విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ , ఎయంవి ఐ హరిత, రిటైర్డ్ డి టి ఓ జైపాల్ ( ట్రైనింగ్ ) ఆర్టీవో అధికారులు, వాహనదారులు, మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం



**చొప్పదండి, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండల కేంద్రంలో మంగళవారం బండారి బీరయ్య అనే రైతుకు చెందిన 30 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ పత్తిని బీరయ్య వ్యవసాయ మార్కెట్ లింక్ రోడ్డు లో ఒక షెడ్డు కిరాయికి తీసుకొని నిలువ ఉంచాడు.

# మనస్థాపంతో లక్కారంలో పురుగుల మందు తాగి యువకుడు మృతి

**ముత్తారం జనవరి, 21 (ప్రజా జ్యోతి)**



మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల సాయికుమార్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబ సభ్యులు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల సాయికుమార్ గత మూడు సంవత్సరాలుగా ఆర్మీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తుండగా మూడు సంవత్సరాల నుంచి ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో తన కుటుంబ సభ్యులకు ఆర్మీపోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చినట్టే వచ్చి చేజారిపోతున్నాయని చెప్పి, మనస్థాపంతో జనవరి 6వ తారీఖున ఏదో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు మూడు సంవత్సరాల నుంచి ఆర్మీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తున్నా కానీ ఎలాంటి ఫలితం రాలేక ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా ఉండిపోతున్నానని పురుగుల మందు తాగి వచ్చాను అని కుటుంబ సభ్యులకు తెలుపగా హుటాహుటిన పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకుపోవాలని తెలుపగా హైదరాబాదులోని ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ జనవరి 20 రాత్రి 7:30 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు నా కొడుకు మృతి పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తండ్రి కూరాకుల సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

# అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన: కరాటే మాస్టర్ నవీన్

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 21, ప్రజా జ్యోతి:**




ఈనెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన 1వ జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా ఇన్విటేషనల్ అంతర్జాతీయ కరాటే క్యాంప్ మరియు టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్, రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జపాన్ దేశం నుండి విచ్చేసిన నలుగురు కరాటే మాస్టర్లు ఇమురా, తనియామ, హిరయామ, హిరోసి మాస్టర్ల సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీ య బ్లాక్ బెల్ట్ పరీక్షలో మండలంలోని బండా లింగాపుర్ గ్రామానికి చెందిన నవీన్ మాస్టర్ ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ చేతులమీదుగా జపాన్ పాస్పోర్ట్ బుక్ నవీన్ మాస్టర్ కు అందజేసి అభినందించారు. జిల్లా ఆర్గనైజేషన్ నుండి 2 ఇద్దరు విధ్యార్థులు, 3 ముగ్గరు మాస్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలు మరియు రాష్ట్రాల నుండి 1500 మంది కరాటే క్రీడాకారులు, మాస్టర్లు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, శిక్షణ శిబి రం, టోర్నమెంట్ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవణ్ కళ్యాణ్, నవీన్ , విశ్వంత్, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

★ అభినందించిన ప్రిన్సిపాల్ వేణు




**కొడిమ్యాల, జనవరి 21, (ప్రజాజ్యోతి ):**

రాష్ట్రస్థాయి మహిళ క్రికెట్ పోటీలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. హైదరాబాద్ లో జరిగిన ఎస్జిఎఫ్ U–19 మహిళ క్రికెట్ విభాగంలో సెకండ్ ఇయర్ విద్యార్థులు చొక్కాల వైష్ణవి, సామల పూజ, మచ్చ నవిత ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి క్రికెట్ ఆడి ఉత్తమ ఆట ప్రతిభను కనపర్చడం జరిగింది. విద్యార్థులను ప్రిన్సిపాల్ వేణు అభినందించి 'స్టేట్ పార్టిసిపేట్ సర్టిఫికెట్' అందించడం జరిగింది. కార్యక్రమంలో ఇంచార్జ్ పిడి బండ్ల భాస్కర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాఫీగా సాగిన గ్రామసభలు



**రామగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్స్ కొరకు నిర్వహించ తలపెట్టిన గ్రామ సభలు మండలంలో తొలిరోజు విజయవంతం అయ్యాయి. అయితే అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందించాలన్న ఉద్దేశంతో వీటి కోసం అప్లికేషన్లు చేసుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశన్ని గ్రామసభలో కల్పించింది. కొత్తగా అమలు చేయనున్న నాలుగు స్కీమ్స్ లో లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే, ప్రజా పాలనతో పాటు కులగణనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం అప్లయ్ చేసిన వారిలో నిబంధనలకు అనుగుణంగా జాబితా రూపొందించారు. మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు మండలంలోని 16 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు. కాగ మొదటీ రోజు ఉదయం సుందిళ్ళ, జల్లారం, పన్నూర్, బుధవారం పేట గ్రామాల్లో 10 గంటల నుండి, మధ్యాహ్నం రత్నపూర్, రాజాపూర్ గ్రామాల్లో 2 గంటల నుండి నిర్వహించి గ్రామ సభల్లో ప్రతిపాదిత జాబితాను ప్రదర్శించి, ఆమోదించారు. అయితే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అనీ ప్రకటించిన అప్లయ్ చేసుకోని వారికి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రభు త్వం నిర్ణయించగా గ్రామ ప్రజల నుండి దరఖాస్తులను సైతం మరోసారి అధికారులు స్వీకరించారు. పన్నూరు గ్రామసభ లో మండల స్పెషల్ ఆఫీసర్, డీసీఎస్ఓ రాజేందర్, సుందిళ్ళ లో ఎంపీడీవో శైలజా రాణి, జల్లారం లో తహసీల్దార్ రామచంద్రరావు, బుధవారం పేట్ గ్రామ సభ లో ఎంపీఓ ఉమేష్ పాల్గొనీ పర్యవేక్షించారు.

**ఇందిరమ్మ కమిటీల చొరవ :**

గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్స్ లా గ్రామ సభలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు, కలగాకుండా ఇద్దరమ్మా కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. గ్రామ సభలో పాల్గొని ప్రకటించిన జాబితాలో పేర్లు రానీ వారి అనుమానాలను నివృత్తి చేసి, గ్రామసభ సజావుగా సాగేలా అధికారులకు గ్రామ ప్రజలకు మధ్య సమన్వయ కర్తల్లా పని చేశారు. ప్రజల అనుమానాలను అభ్యంతరాలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి, నూతన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించేందుకు కృషి చేశారు. పన్నూరు గ్రామపంచాయతీ గ్రామసభలో ఇందిరమ్మా ఇండ్లకు సంబంధించిన జాబితాలో 222 మంది, ఆత్మీయ భరోసాకు 28 మంది, రేషన్ కార్డులకు 86 మంది ఎంపికైన జాబితాను ప్రదర్శించారు. రత్నాపూర్ గ్రామపంచాయతీకి సంబంధించి జరిగిన గ్రామసభలో ఇందిరమ్మా ఇండ్లకు 332 మంది, ఆత్మీయ భరోసా కు 133 మంది, రేషన్ కార్డుకు 90 మంది ఎంపికైన జాబితాను ప్రదర్శించారు. బుధవారం పేట గ్రామ పంచాయతీకి సంబంధించిన జరిగిన గ్రామసభలో ఇందిరమ్మా ఇండ్లకు 154 మంది, ఆత్మీయ భరోసా కు 61 మంది, రేషన్ కార్డులకు 31 మంది ఎంపికైన జాబితాను ప్రదర్శించారు. రాజాపూర్ గ్రామపంచాయతీ సంబంధించి జరిగిన గ్రామసభలో ఇందిరమ్మా ఇండ్లకు 146 మంది, ఆత్మీయ భరోసా కు 39 మంది, రేషన్ కార్డులకు 37 మంది ఎంపికైన జాబితాను ప్రదర్శించారు. జల్లారం గ్రామ పంచాయతీకి సంబంధించి జరిగిన గ్రామసభలో ఇందిరమ్మా ఇండ్లకు 185 మంది, ఆత్మీయ భరోసాకు 74 మంది, రేషన్ కార్డులకు 23 మంది అధికారులు ప్రదర్శించారు. ఈ సమావేశాల్లో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యా గౌడ్, మాజీ సర్పంచ్ కేక్కర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండూ అంజన్న, పుల్లెల కొమురయ్య, గాజుల శ్రీనివాస్ గౌడ్ పుల్లెల సతీష్, బోగే ప్రకాష్, మట్ట రాజు కుమార్, గాజుల శ్రీనివాస్ గౌడ్, పెరుమండ్ల ప్రసాద్, రాం నారాయణ, సంతోష్, రమేష్, గ్రామలా కార్యదర్శులు గంగు ల సంతోష్ రమేష్, నజుమా, రాకేష్, కిరణ్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# అక్షర హై స్కూల్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడెన్స్ ప్రారంభోత్సవ వేడుకలు

**డివిజన్ లొ మొట్ట మొదటి స్కౌట్స్ అండ్ గైడెన్స్ పాఠశాల: కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్**






**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 21, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడెన్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణతో, నీతి నిజాయితీతో, విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా ఉండాలని సూచనలు ఇచ్చినారు. అనంతరం ఎం.ఇ.ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడెన్స్ ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అందరు విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచనలు చేసినారు. మెట్ పల్లి డివిజన్ స్థాయిలో స్కౌట్స్ అండ్ గైడెన్స్ ప్రారంభించిన మొదటి పాఠశాలగా నిలిచిందని కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్ అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడెన్స్ లో సభ్యత్వం తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరారు.

# జాబితాలో పేరు రానివారు మరల దరఖాస్తు చేయవచ్చు

★ ప్రజాపాలన–గ్రామసభలో జగిత్యాల అదనపు కలెక్టర్

★ జేఎన్టీయూ లో పరీక్ష కేంద్రం పరిశీలన

★ జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ





**కొడిమ్యాల, జనవరి 21, (ప్రజాజ్యోతి ):**

జాబితాలో పేరు రానటువంటి వారు మరల దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం జనవరి 26న ప్రవేశ పెట్టబోయే నాలుగు పథకాలపై ప్రజా పాలన – గ్రామ సభలు నిర్వహించగా కొడిమ్యాల మండలంలో మంగళవారం నుండి పలు గ్రామాలలో గ్రామసభలు మొదలయ్యాయి. కాగా రాంసాగర్ గ్రామంలోని గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు స్కీములలో సర్వే ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులలో అర్హులైన వారిని గ్రామసభ ద్వారా ఆమోదం తెలపాలని, ఆమోదం పొందిన జాబితాను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు. జాబితాలో పేరు లేని సభ్యులు మరల దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో బుధవారం జరుగబోయే జేఈఈ ఎగ్జామ్ సెంటర్ ను పరిశీలించి, జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎమ్మార్వో రమేష్, ఎంపీడీఓ స్వరూప, సీఐ రవి, ఎస్సై సందీప్, ఏఈఓ, టిఏ, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల్,జనవరి 21, (ప్రజాజ్యోతి)

జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో పాల్గొని అప్లికేషన్ పెట్టుకోవడానికి వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.అనంతరం అధికారులతో మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి రిసీవ్డ్ కాఫీ ఇవ్వాలని సూచించారు.మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యం.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా లబ్ధిదారులకు చేకూర్చలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి అందరికీ రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నారు.రేషన్ కార్డ్ జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అందరికీ ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డ్ కల్పిస్తామని అన్నారు.నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి సంవత్సర కాలం నుండి మహిళల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తుంది ఇలాంటి కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేదు కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు.500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ గ్రహిణీలకు ప్రభుత్వం కలిపిస్తుంది అని అన్నారు.19వ వార్డులో నివసిస్తున్న వారంతా నిరుపేద కుటుంబాలు రోజువారి కూలీదారులు నిరుపేద కుటుంబాలు వారి సంక్షేమమే ధ్యేయంగా 200 యూనిట్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ కల్పిస్తుంది బహుశా 19వ వార్డులో 90% కుటుంబాలు వివిధ విద్యుత్ పొందుతున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన వారందరికీ ఇల్లు కల్పించే విదంగా చూడాలని అధికారులకు సూచించారు మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని వారికి గుడిసెలు ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించాలని అదికారులకు సూచించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా నేను ఎమ్మెల్యేగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నసమయంలో జగిత్యాల పట్టణంలోని నూకపల్లి కాలనీలో భూమి సేకరించి ఒక్కరికి 90 గజాల భూమిని కల్పించి ఇంద్రమ్మ ఇంటి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు.వాటిలో కొన్ని బేస్మెంట్ స్థాయిలో కొన్ని స్లాబ్ మరియు వివిధ హోదాలో నిర్మాణం జరిగి ఆగిపోయాయి.తదుపరి కాలంలో నేను ఎమ్మెల్యేగా ఓడిపోవడం తదుపరి వేరే ప్రభుత్వం ఏర్పడడం వాటిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందించలేకపోయారు.ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొంది నిర్మాణం పూర్తికాని ఇండ్లు 1600 ఉన్నాయి వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.స్థానిక ప్రజలతో మాట్లాడు నాది కూడా ఈ 19 వ వార్డు అని అందుకే మీతో పాటు వార్డు సభలో పాల్గొనాలని వచ్చానని తెలిపారు.జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని మళ్లీ అందరూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఇచ్చే రిసీవ్డ్ కాఫీ తీసుకోవాలని తెలిరు.ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్,కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్,కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తోట నరేష్ అద్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టవల్ ను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి





జగిత్యాల, జనవరి 21, (ప్రజాజ్యోతి).

నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ మండలం మేడిపెల్లి లో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి పలు వంటకాలు స్వయంగా తయారు చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి K.రాము నాయక్ పాల్గొని విద్యార్థుల వంటకాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు ఇంకా ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హమీద్ ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్ మరియు ఉపాధ్యాయులు N.సుధాకర్, మనోహర్,పడిగెల రాజేందర్ రెడ్డి, మల్హాల్ రావు, చంద్ర ప్రకాష్ రెడ్డి,నరేష్,రాజేందర్,పవన్, నరసయ్య,రుక్సానా,సదాలక్ష్మి,సుమలత,నవ్యలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు సత్కరించిన అగ్రికల్చర్ యూనివర్సిటీ వాయిస్ ఛాన్సలర్



జగిత్యాల బ్యూరో జనవరి 21 ప్రజా జ్యోతి:

హైదరాబాద్ లో నీ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో మంగళ వారం నాడు మాజీ మంత్రివర్యులు జి.రాజేశం గౌడ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య శాలువాతో సత్కరించి వారికి చెట్టు మొక్కని ఇవ్వడం జరిగింది.

# మోసం చేసిన కేసులో ఓ వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమాన

జగిత్యాల క్రైమ్ జనవరి 21 ప్రజా జ్యోతి:

గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన★వివరించిన న్యాయమూర్తి మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా, పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయని నమ్మించి రాపిల్లి నాగేష్ మరియు అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000/- రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు ఇవ్వడం జరిగింది. తమకు ఇచ్చిన వీసాలు నకిలీవని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఎగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కేసు విచారణలో భాగంగా జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, కోరుట్ల సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు మనోజ్ కుమార్ కు 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ యొక్క కేస్ లో ఏపీపీ గా ప్రణయ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్, వి వెంకటేశ్వర్ రావు, ఎస్ ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ మహేశ్వర్, నిందితుని కి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

## వివిధ వార్డులలో ప్రజా పాలన వార్డ్ సభ మీటింగ్ ఏర్పాటు



ధర్మపురి (జనవరి 21) ప్రజా జ్యోతి:

మంగళవారం రోజు ధర్మపురి పట్టణము ప్రజాపాలన లో భాగంగా వివిధ వార్డులలో ప్రజా పాలన వార్డ్ సభ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వార్డ్ మీటింగ్ లో,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డ్ అప్లికేషన్,సవరణలు అంశాల పైన వార్డుల వారిగా తీర్మానించడం జరిగింది.నూతన అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ సంఘీ సత్తమ్మ , వైస్ చైర్మన్ ఇందారపు రామన్న , మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ , స్పెషల్ ఆఫీసర్ చిత్రో, అగ్రికల్చర్ ఆఫీసర్,మున్సిపల్ వార్డు కౌన్సిలర్స్ వేణుగోపాల్, సంతోషి, కిరణ్మయి,కార్తీక్, సుధాకర్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జగిత్యాల ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం




జగిత్యాల, జనవరి21, (ప్రజాజ్యోతి).

మంచిర్యాల జిల్లా లక్షట్ పెట్ మండలం.దౌడపల్లి గ్రామం. ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మరియు రాష్ట్ర గంగపుత్ర మత్స్యకార సంఘాల పెద్దలు సభ్యులు కలిసి ముచ్చకుర్తి పోచయ్య వయసు 30 వారి హఠాత్తు మరణం పై గంగపుత్ర కుల బంధువులు తమకు తోచిన సహాయంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జగిత్యాల ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘ సభ్యులు 21,016/-రూపాయలు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రల తిరుపతి అధికార ప్రతినిధి గుమ్మల వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ ఉపాధ్యక్షులు బద్దల గంగ రాజ్యం తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ.తెలంగాణ గంగపుత్ర ఐక్యత మహిళ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కల్లెడ రజిత దౌడపెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు గంగపుత్ర కుల పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల జిల్లాకు ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక

జగిత్యాల బ్యూరో జనవరి 21 ప్రజా జ్యోతి:


G.SRINIVAS RAO
Private Secretary to Hon'ble Minister for Transport & BC Welfare Government of Telangana

TP - No.139, Dt: 21.01.2025

FURTHER PROGRAMME FOLLOWS

జగిత్యాల జిల్లా లో గ్రామ సభకు బుధవారం భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నవారు. ధర్మపురి నియోజకవర్గంలోని జైన గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే గ్రామ సభకు జగిత్యాల జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లు హాజరుకానున్నారు

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల్ టౌన్,జనవరి 21, (ప్రజాజ్యోతి ).**

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ 29వ వార్డు లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వార్డు సభ కార్యక్రమంలో పాల్గొని రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అర్హుల గుర్తింపు,దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాల పై ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ చిరంజీవి, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ పంబాల రాం కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పెద్దులు ,వార్డు ప్రజలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డాక్టర్స్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో జనవరి 21 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం రోజున కలెక్టర్ బి. సత్యప్రసాద్ వెటర్నరీ డాక్టర్స్ డైరీ 2025 ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్, జగిత్యాల జిల్లా వెటర్నరీ డాక్టర్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అచ్చె శ్రీనివాస్, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్స్ సంతోష్ పాల్గొన్నారు.

# టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో జనవరి 21 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, టి.ఎన్.జీ.ఓ.ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు. టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల నిరంతర కృషివలననే జగిత్యాల జిల్లా అన్నిరంగాలలో ముందు వరుసలో ఉన్నదని, ఈ సంవత్సరం కూడా ఇదే స్పూర్తి తో పనిచేద్దామని అన్నారు. తదుపరి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెద్బాబు, మహమూద్, రాజేందర్, రాజేశం, సుగుణకర్, మధుకర్, మమత, శైలజ, శ్రావణి, రాజశ్రీ, అరుణ, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్,కుమారస్వామి,సంపత్,హరి ప్రసాద్, ప్రమోద్, మోహన్, మహేష్, కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన విప్ అడ్లూరి





**ధర్మపురి (జనవరి 21 )ప్రజా జ్యోతి :**

ప్రజపాలనలో భాగంగా బుధవారం రోజున ధర్మపురి మండలం జైన గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో పాల్గొనడానికి విచ్చేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీటింగ్ కి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించినారు.

## అక్షర చిట్ ఫండ్స్ ఛైర్మన్ పెరల శ్రీనివాస్ రావు అరెస్ట్

**జగిత్యాల జనవరి 21ప్రజా జ్యోతి :**



అక్షర చిట్ ఫండ్స్ ఛైర్మెన్ పేరాల శ్రీనివాస రావు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు సైదాపూర్ ఎస్ఐ సీహెచ్ .తిరుపతి మంగళవారం తెలిపారు సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన ఊసకోయిల వెంకటపతి అనే వ్యక్తి రెండు సంవస్త్రాల కిందట హుజురాబాద్ అక్షర చిట్ ఫండ్స్ లో రూపాయలు 10 లక్షలు చిట్టి వేశాడని చిట్టి డబ్బులు కాలపరిమితి అయిపోయినప్పటికి అక్షర చిట్ ఫండ్స్ ఛైర్మన్ పేరాల శ్రీనివాసరావు డబ్బులు ఇవ్వడం లేదని వెంకటపతి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు దీనితో హుజురాబాద్ అక్షర చిట్ ఫండ్స్ ఛైర్మన్ ను అరెస్ట్ చేసి హుజురాబాద్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం





**కొడిమ్యాల,జనవరి 21,(ప్రజాజ్యోతి ):** మండలం పూడూర్ గ్రామ శివారులోని జడ పరశురాములు వ్యవసాయ భూమి లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సందీప్ తెలిపారు.మృతుని ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.